జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

శుక్రవారం 31 జనవరి 2025 పేజీలు 10




### గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ఏర్పాటుకు రైతులు సహకరించాలి



7లో..

# ఎండిన పల్లె ప్రకృతి వనాలు



## పట్టించుకోని పంచాయతీ కార్యదర్శులు లక్షల రూపాయలు వృధా నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం



**మంగపేట, జనవరి 30(ప్రజా జ్యోతి ):** పల్లెల్లో పచ్చదనం నింపి చెట్లను పెంచి వాటి పచ్చదనం నుంచి వచ్చే స్వచ్ఛమైన గాలితో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం 2021లో ప్రతి గ్రామ పంచాయతీ దాని హాబిటేషన్ లో పల్లె ప్రకృతి, బృహత్ పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసింది. ప్రతి గ్రామంలోని పల్లె ప్రకృతి వనం అక్కడ ఉన్న ప్రభుత్వ, అటవీ భూముల వెసులుబాటును బట్టి ఎకరం నుండి ఐదు ఎకరాల భూమిని సేకరించి చెట్లను పెంచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందు కోసం ఎన్ఆర్ఈజీఎస్, గ్రామపంచాయతీ, హరితహారం పేరుతో నిధులు మంజూరు చేసి ప్రతి పల్లె ప్రకృతి వనాల్లో నీడనిచ్చే చెట్లతో పాటు పండ్ల మొక్కలు, ప్రకృతి అందాల నిచ్చే మొక్కలను తెచ్చి నాటారు.

2 లో..

# జాతీయస్థాయి సైక్లింగ్ పోటీల్లో సత్తా చాటిన భూపాలపల్లి జిల్లా విద్యార్థులు

– ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో విద్యార్థులకు శాలువాలు కప్పి అభినందించిన ఎమ్మెల్యే జీఎస్సార్

గణపురం ప్రజాజ్యోతి జనవరి 30: ఇటీవల బీహార్ రాష్ట్ర రాజధాని పాట్నాలో జరిగిన జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ పాఠశాల, మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని విజయం సాధించడం అభినందనీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.



9లో..

# ఎండిన పల్లె ప్రకృతి వనాలు





మొదటి పేజీ తరువాయి

ఇక్కడ వరకు ప్రభుత్వ లక్ష్యం బాగానే ఉన్నా దాన్ని ఆచరణలో అధికారుల చిత్తశుద్ధి లోపించడంతో అనుకున్న లక్ష్యం నెరవేరునట్లు కనిపిస్తుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా పచ్చగా ఉన్న పల్లె ప్రకృతి వనాలు నేడు ఎండిపోయి వెలవెలబోతున్నాయి. పంచాయతీ కార్యదర్శుల అలసత్వంతో వాటిని నిర్వహణను గాలికొదిలేయడంతో నాలుగు సంవత్సరాల పాటు ఏపుగా పెరిగిన పల్లె ప్రకృతి వనాలు నేడు ఎండిపోయి జీవచ్ఛంలా నేలకొరిగాయి. ప్రభుత్వాలు మారడమో, అధికారుల నిర్లక్ష్యమో, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమో, తెలియదు కాని మండలంలోని అన్ని పంచాయతీల్లో పల్లె ప్రకృతి వనాలు నేడు నిరాదరణకు గురై వెల వెల పోతున్నాయి

**మండలంలో 45 పల్లె ప్రకృతి వనాలు..**

మంగపేట మండలంలోని 25 గ్రామపంచాయతీలు వాటి హాబిటేషన్ లో 45 పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు. అందు కోసం ఎన్ఆర్ఈజీఎస్ నుండి రూ. 52 లక్షల 64 వేలు ఖర్చు చేయగా ఇందులో కూలీల(వేజ్) కోసంరూ. 32 లక్షల 48 వేలు, రూ. 20 లక్షల 16 వేలు మెటీరియల్ కోసం ఖర్చు చేశారు. అదే కాకుండా ప్రతి పంచాయతీ నుంచి కార్యదర్శులు పల్లె ప్రకృతి వనాల్లో చుట్టూ గార్డెనింగ్ కోసం అందమైన మొక్కల కొనుగోలు కోసం 25 గ్రామ పంచాయతీల్లోరూ. 30 నుంచి 45 లక్షల వరకు నిధులు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో కొందరు కార్యదర్శులు తమ చేతివాటం ప్రదర్శించి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డట్లు ఆరోపణలు సైతం ఉన్నాయి.

**ఇంత ఖర్చుచేసి నేడు ఎండగట్టారు..!**

పల్లె పకృతి వనాల కోసం కోట్లు, లక్షలు ఖర్చు చేసిన ప్రభుత్వం వాటి నిర్వహణలో శ్రద్ధ పెట్టకపోవడంతో నేడు ఎండిపోయి మోడువారి పోయాయి. నాలుగు సంవత్సరాల క్రితం పచ్చగా ఉండి ప్రజలకు ఆహ్లాదాన్ని పంచిన పల్లె ప్రకృతి వనాలు నేడు ఎండిపోయి దర్శణమిస్తుండడంతో పాటు అసాంఘీక కార్యక్రమాలకు పోకిరీలకు అడ్డగా మారి పోయాయనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు మండలంలోని పల్లె ప్రకృతి వనాల దుస్థితిపై దృష్టి సారించి మండల, గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసి పల్లె ప్రకృతి వనాలకు గత వైభవాన్ని తేవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా విమాల్ కుమార్ జైన్ జన్మదిన వేడుకలు

**గార్ల, జనవరి 30(ప్రజా జ్యోతి)**



బీజేపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి రావుక విమల్ కుమార్ జైన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.గార్ల మండల బిజెపి అధ్యక్షులు శివకృష్ణ అధ్యక్షతన బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో నెహ్రూ సెంటర్ లో రావుక విమల కుమార్ జైన్ పుట్టినరోజు సందర్భంగా పార్టీ నాయకులు శాలువా కప్పి,పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ లోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ సీనియర్ నాయకులు,బిజెపి పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు గూగుల్ దేవా, అజ్మీర రాము,ఎడ్ల రాజశేఖర్,కత్తి రాజేష్,వెంగలి బుచ్చిబాబు, గోన దేవేందర్, రాంబాబు, బానోత్ హరి, వాసు, విమల్ జైన్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూకృషి చేయాలి




**మరిపెడ,జనవరి30(ప్రజాజ్యోతి)**

కుష్టువ్యాధి నిర్మూలకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ వర్ధతి సందర్భంగా జాతీయ కుష్ఠ వ్యాధి నిర్మూలనా పక్షోత్సవాలలో భాగంగా జాతీయ రహదారి పై ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జనవరి 30 నుండి ఫిబ్రవరి 13వరకు జరిగే కుష్ఠ వ్యాధి సర్వే గురించి అవగాహనా సదస్సు మరియు అదేవిధంగా కుష్ఠ వ్యాధి గ్రస్తులపై వివక్ష చూపబోమని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.వైద్యాధికారి డాక్టర్ రవి మాట్లాడుతూ కుష్ఠ వ్యాధి గాలి ద్వారా మరియు సన్నిహిత సాన్నిధ్య వల్ల ఒకరి నుండి ఒకరికి మైక్రో బాక్టీరియా లేప్రే మరియు మైక్రో బాక్టీరియా,లేపరోమాటున్ అనే బాక్టీరియా వలన వ్యాపిస్తుందని,వ్యాధి ప్రారంభ దశలో, ఎటువంటి అంటు వ్యాధులు లక్షణాలను చేపించకుండా 5 నుండి 20ఏళ్ళు ఉంటుంది.వ్యాధి లక్షణాలు చర్మం మీద కందిన లేదా రంగు మారిన మచ్చలు,స్పర్శ లేకపోవడం,చర్మం పై బొడిపెలు, పొడిబారిన మరియు గట్టిబడిన చర్మం, కనురెప్ప వెంట్రుకలు మరియు కనుబొమ్మలు పూర్తిగా లేదా పాక్షికంగా దెబ్బ తినడం,చేతి వేళ్ళు,కాలివేళ్ళు చిన్నగా అవడం, కండరాల బలహీనత, నరాల,శ్వాసనాళ క్షిణత ఉంటాయని,వ్యాధి ని త్వరగా గుర్ధించి 6నుండి 12 నెలల వరకు చికిత్స తీసుకుంటే త్వరగా కోలుకోవచ్చని అని అన్నారు.కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూకృషి చేయాలి ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి,హెల్త్ సూపెర్వైసోర్స్ కృష్ణ,సుదర్శన్,ఆచార్యులు,లక్ష్మి,పల్లె దవాఖాన సిబ్బంది సాయి శ్రీ, సిరి, సతీష్,ఉపేంద్ర, సరిత,అఖిల, తరణి, ఎన్ఎంఎస్ హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, ప్రవీణ్,ఆశ ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల సాధనకు కృషి..

**టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి.**

**- 2025 డైరీ ఆవిష్కరణ .**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 30, ప్రజా జ్యోతి.**



జర్నలిస్టుల సమస్యల సాధనకు కృషి చేస్తానని, సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి తెలిపారు. గురువారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన ఐజేయు 2025 డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి జిల్లా కమిటీ హాజరు కాగా డైరీ ని ఆవిష్కరించి, జర్నలిస్టు సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, జాతీయ నాయకులు దాసరి కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు గాడేపల్లి మధు, కంకణాల సంతోష్, గడ్డం కేశవమూర్తి, వల్లాల వెంకటరమణ, తోట సుధాకర్, నల్లాల బుచ్చిరెడ్డి, కార్యవర్గ సభ్యులు. ఇసి మెంబర్లు పల్లె రామారావు, ఓదెలు, గన్ను సంతోష్, రాజేందర్, నయీమ్ భాష, తాళ్ల రవి, జర్నలిస్ట్ మిత్రులు పాల్గొన్నారు.

# 420 హామీలపై వినతిపత్రం

**మంగపేట, జనవరి 30(ప్రజా జ్యోతి ):**మంగపేట మండల కేంద్రంలోని గాంధీ జీ చిత్రపటానికి 420 హామీలపై బీఆర్ఎస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మి నారాయణ వినతి పత్రం అందజేసి రాష్ట్ర ప్రభుత్వం పై నిరసన తెలిపారు. బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు గాంధీజీ వర్ధంతి సందర్భంగా లక్ష్మి నారాయణ మొదట గాంధీజీ చిత్రపటానికి స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు ఇప్పటివరకు అమలు చేయలేదని ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను, హామీలను నెరవేర్చడంలో సీఎం రేవంత్ ఫేలయ్యారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి ఇకనైనా హామీలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, పిఏసిఎస్ చైర్మన్ తోట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ , జిల్లా నాయకులు తాటి కృష్ణ,బిఆర్టి యు జిల్లా అధ్యక్షులు కూర్బన్ ఆలీ, జిల్లా మహిళ నాయకురాలు కొమరం ధనలక్ష్మి,మహిళ మండల అధ్యక్షురాలు, గోస్కుల లక్ష్మి, మహిళలు, కాటూరి సుగుణ, అనురాధ,,పిఏసిఎస్ డైరెక్టర్లు, అచ్చ సత్యనారాయణ, సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు, సింగారిబోయిన నర్సయ్య ,పార్టీ నాయకులు గాదె శ్రీనివాస్ చారి, పబ్బోజు సత్యనారాయణ చారి,ఇదునూరి రవీందర్, చల్లగురుగుల తిరుపతి,మార్పుల వెంకట్ రెడ్డి, మాలికంఠ శంకర్, నిమ్మగడ్డ ప్రవీణ్, హుస్సేన్, ,అయూబ్,బుట్టో, అన్వర్,, పంజాల సత్యం,పంజాల సత్యనారాయణ, గుడిసేవ నాగేశ్వరావు,కర్రీ శ్రీను , బత్తుల వెంకన్న, కొంకతి బిక్షపతి, మాటూరి సోమయ్య, కుంజ వెంకటేశ్వర్లు, గంగుల శ్రీను ,గ్రామ కమిటీ అధ్యక్షులు రావుల రమణ,చంద్రరావు,పండా శ్రీనివాస్, పుల్లారావు ,మునిగాల సాంబులు, పొదేం రాంబాబు, పగడాల వెంకట్ రెడ్డి ,యూత్ నాయకులు ముప్పారాపు సందీప్, సుంకోజు ప్రశాంత్ ,బొడ ప్రసాద్, లంజపల్లి సారయ్య ,ఆది, సోషల్ మీడియా వారియర్స్ బీస సాంబయ్య, గుడివాడ శ్రీహరి, పూజారి సతీష్,మునిగాల నరేష్, బియ్యని శ్రీను తదితరు లు పాల్గొన్నారు.



# కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 30, ప్రజా జ్యోతి.** కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి సమిష్టిగా కృషి చేయాలని హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య విజ్ఞప్తి చేశారు. జాతీయ కుష్టు నిర్మూలన దినం సందర్భంగా గురువారం రోజు ఫాదర్ కొలంబో నర్సింగ్ కాలేజీ ఆవరణ లో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అడిష్నల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. మదన్ మోహన్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం 2 నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగింది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధిగ్రస్తులకు సేవలందించిన మహాత్మా గాంధీ వర్ధంతి అయిన జనవరి 30 న జాతీయ కుష్టు నివారణ దినం జరుపుకుంటున్నామని అలాగే ఈనెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 13 వరకు కుష్టు వ్యాధిపై ప్రజలకు అవగాహన కలిగించడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేశారు. కుష్టు వ్యాధి నిర్మూలనలో ప్రభుత్వ విభాగాలతో పాటు స్వచ్ఛంధ సంస్థలు విశిష్టమైన సేవలు అందించడం వల్ల ప్రేవలెన్స్ రేటు ఒకప్పుడు 10000 జనాభాకు 80 నుండి 100 కేసులు ఉండగా ప్రస్తుతం 10000 జనాభాకు ఒకటి కంటే తక్కువగా నమోదు అవుతున్నాయన్నారు. తొలి దశలోనే గుర్తించి బహుళ ఔషధీ చికిత్స ద్వారా 6-12 నెలలపాటు తగిన చికిత్స అందించినట్లయితే పూర్తిగా నయమవుతుందని ఎలాంటి అంగవైకల్యానికి గురికాకుండా కాపాడవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. మదన్ మోహన్ రావు, ఫాదర్ కొలంబో నర్సింగ్ కాలేజ్ డైరెక్టర్ ఫాదర్ సంపత్ కుమార్, ప్రిన్సిపల్ మాధవి, జిల్లా టిబి నియంత్రణ అధికారి డాక్టర్ హిమ బిందు, ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇస్తాకర్ అహ్మద్, బోడగుట్ట వైద్యాధికారి డాక్టర్ సృజన, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, ఫిజిఓథెరపిస్ట్ నరసింహా రెడ్డి, సర్వ ప్రేమ సొసైటి నుండి డాక్టర్ సత్యానారాయణ, సభ్యులు భాస్కర్ రెడ్డి, ప్రభాకర్, రిటైర్డ్ డిపిఎంఓ శ్రీ ప్రభాకర్ రెడ్డి, డిపిఎంఓ లు సతీష్ రెడ్డి, రవీందర్, అనుపమ, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లేప్రొసి విభాగంలో పని చేసి రెటైర్ అయిన పారా మెడికల్ అధికారుల సంఘం సభ్యులు, ఆశా లు, ఏఎన్ఎం లు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముడి మార్గం అనుసరణీయం

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతిపితకు ఘన నివాళి.**



**పరకాల, జనవరి 30, ప్రజా జ్యోతి:** జాతిపిత మహాత్మా గాంధీ చేసిన అహింసా పోరాటం ఆదర్శనీయమని, ప్రపంచానికంతటికి చాటిన ఘనత మహాత్ముడుదని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. గురువారం రోజున పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతిపితకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి సమగ్రత, ఐక్యతను నిలబెట్టేందుకు గాంధీ మార్గం ఆదర్శణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిన్నాలగోనాథ్, చందుపట్ల రాఘవరెడ్డి, పసుల రమేష్, మార్క రఘుపతి గౌడ్, పబ్బ శ్రీనివాస్, లక్కం వసంత, ఉడుత అరుణ్, గొట్టి రమేష్ ,దుప్పటి రాజేష్, మార్క రజనీకాంత్, ఎండి అలీ, సూదమల్ల కిషోర్, ఎండి సాధిక్ పాషా, బొచ్చు జెమిని, అనిల్ ,సుధీర్ బాబు, కిషన్, బొచ్చు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



**రాయపర్తి, జనవరి 30, ప్రజా జ్యోతి.** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం బాపూజీకి ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అహింస సత్య గ్రహం అనే ఆయుధాలతో భారత స్వాతంత్ర సంగ్రామాన్ని ముందుకు నడిపించిన జాతిపిత స్వర్గీయ మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగాఆ మహనీయుడి త్యాగాలను స్మరించుకుంటూ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించినా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమం రాయపర్తి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న స్వరాజ్య స్థాపనకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, బాపూజీ సేవలను స్మరించుకొని, భారత స్వాతంత్ర సంగ్రామంలో అహింస మార్గాన్ని ఎంచుకొని దేశం కోసం గాంధీజీ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు,దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన గాంధీజీ జీవితం ఒక పఠనీయ గ్రంథమని,మహనీయుని ఆశయాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టీఎం కృష్ణమాచార్యులు,ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మండల మైనారిటీ సేల్ అధ్యక్షులు ఎండీ అఫ్రోజ్ మండల ఏస్సీ చిర్ర మల్లయ్య, మండల ముఖ్య నాయకులు:- ఎసి రెడ్డి శ్రీనివాసరెడ్డి,ఊళ్ళేగుల యాదగిరి,ఊళ్ళేగుల నర్సయ్య,ఐరెడ్డి ఎల్లా రేడ్డి,ఎండీ రఫీ,కచనపల్లి వనజా రాణి,ఎండీ. ఉస్మాన్,మద్దెల వెంకన్న, రఫి,నరసింహుల రా%శీ%మ్మూర్తి, సయ్యద్

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో

## గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేత !

**గార్ల,జనవరి 30(ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినప్పటికి ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఆరోపిస్తూ గార్ల మండలం లో బీఆర్ఎస్ నాయకులు గాంధీ పార్క్ లో ఉన్న గాంధీ విగ్రహానికి వినపత్రాలు అందజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినప్పటికి ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా గాంధీ విగ్రహానికి వినపత్రాలు అందజేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు పూర్తి చేయనందుకు నిరసనగా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ అలవి కానీ హామీలతో కాంగ్రెస్ అధికారం చేపట్టింది. తీరా గెలిచాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. తులం బంగారం, నాలుగు వేల పెన్షన్, రైతు భరోసా రూ.15 వేలు ఇలా అనేక హామీలను విస్మరించిందని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ప్రశ్నించే గొంతుకులపై ఉక్కుపాదం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రజల తరపున పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఎన్ని కేసులు పెట్టినా పేదల కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో గార్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్,పార్టీ సీనియర్ నాయకులు గట్టు అనంత రాములు, కార్యదర్శి పానుగంటి రాధాకృష్ణ, శీలంశెట్టి రమేష్, ,ఎండి షఫీ ఉద్దీన్ అంకేపాక రవి కిరణ్, ప్రభాకర్, లచ్చు,మీగడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# 420 రోజులైంది 420 హామీల అమలెప్పుడు..



దాస్యం వినయ్ భాస్కర్.

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 30, ప్రజా జ్యోతి.** భారతదేశ జాతిపిత గాంధీజీ వర్ధంతి సందర్భంగా హనుమకొండ పెట్రోల్ పంపు వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించిన మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ అనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి నెరవేర్చక 420 రోజులు అవుతున్న సందర్భంగా గాంధీజీ విగ్రహానికి వినతిపత్రాన్నిఅందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చింది.. అధికారంలోకి వచ్చి 420 రోజులు పూర్తి అయ్యాయి మరి హామీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఏడాది పాలన కోతల పాలన, ఎగవేతల పాలన,ఎదురుచూపుల పాలన అవుతోంది ఉద్యమ చేశారు. రైతులు రైతుబంధు , రైతుబీమా కోసం ఎదురు చూపులు చూస్తున్నారని, రైతు కూలీలు 12 వేలు ఎప్పుడిస్తారని ఎదురు చూస్తున్నారని అన్నారు. మహిళలు 2500 , వృద్ధులు పెంచిన 4000, దివ్యాంగులు 6000 పింఛన్ ఎప్పుడిస్తారని ఎదురుచూస్తున్నారు, పెళ్లైన తెలంగాణ ఆడబిడ్డలు తులం బంగారం ఆచూకీ లేకపోయిందని అన్నారు. గ్రామ సభలల్లో మీరు ఇచ్చిన హామీల గురించి మిమ్మల్ని ప్రశ్నించిన.. రైతులను పోలీసులతో, కాంగ్రెస్ గుండాలతో కొట్టిస్తున్నారని, 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేసే వరకు ప్రజల తరపున టీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని హెచ్చరించారు.



# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన బి.ఆర్.ఎస్. నాయకులు

**రాయపర్తి, జనవరి 30 ,ప్రజా జ్యోతి.**

రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో గురువారం బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు బోనగిరి చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ న ఎస్. ఆర్ .ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకుల. పరుపటి శ్రీనివాస్ రెడ్డి సహాయంతో పంపిణి చేసిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి, ఫౌండేషన్ ప్రతినిధులు, పార్టీ నాయకులు గజవెల్లి ప్రసాద్,



పోగులకొండ వేణు, చందు రామ్, ఎల్లస్వామి, ఎండీ యూసఫ్, కందికట్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సురేందర్ రాథోడ్ జన్మదిన వేడుకలు

**రాయపర్తి ,జనవరి 30 ,ప్రజా జ్యోతి:** రాయపర్తి మండల కేంద్రంలోని బి.ఆర్.ఎస్ మండల పార్టీ కార్యాలయం లో గురువారంరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అభిమాని, ఎస్. ఆర్.ఆర్. ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి విరాభిమాని, ఫౌండేషన్ ప్రతినిధి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు 'సురేందర్ రాథోడ్ నాయక్' జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు గజవెల్లి ప్రసాద్,



ఆశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, ఎండీ యూసఫ్, ఉపేందర్, నేతవత్ శ్రీధర్, శ్రీనివాస్, కృష్ణ కాంత్,తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ గాంధీ వర్ధంతి

**ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిన 6 గ్యారంటీలు రాష్ట్రం ఏర్పడి 420 రోజులు గడచిన సందర్భంగా 420 హామీలు నెరవేర్చాలని కోరుతూ గాంధీ చిత్రపటానికి వినతి పత్రం అందించిన బి.ఆర్.ఎస్. నాయకులు.**

**రాయపర్తి, జనవరి 30, ప్రజా జ్యోతి.**

రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం రాయపర్తి మండల కేంద్రంలోని బి.ఆర్.ఎస్ మండల పార్టీ కార్యాలయం లో గురువారం భారత దేశ జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు అవుతున్న సందర్భంగా వారు మేనిఫెస్టో లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ లు, 420 హామీలు అమలుచేయాలి అని బి.ఆర్.ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి వినతి పత్రం ఇచ్చిన రాయపర్తి బి.ఆర్.ఎ స్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ



రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు చెవ్వ కాశీ నాథం, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, కుందూరు యాదగిరి రెడ్డి, గజవెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, ఎండీ యూసఫ్, ఉపేందర్, నేతవత్ శ్రీధర్, శ్రీనివాస్, కృష్ణ కాంత్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధిహామీ అవినీతి అక్రమాలపై బాధ్యులపై చర్య తీసుకోవాలి

**మరిపెడ,జనవరి30(ప్రజాజ్యోతి)**

మరిపెడ మండలం నీలికుర్తి,ఎల్లంపేట గ్రామాలలో పనులలో జరిగిన అవినీతి అక్రమాలపై బాధ్యులపై చర్యలు చేపట్టి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ,గుండ గాని మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 15 రోజులుగా 2023-24 సంవత్సరం వరకు జరిగిన పనులపై అధికారులు సోషల్ ఆడిట్ నిర్వహించారు.వివిధ గ్రామాల్లో ఉదయం 11 గంటలకు గ్రామాల్లో ఉపాధి కూలీలు లేక ఆడిట్ నిర్వహించడం ఏమిటని నీలికూర్తి గ్రామంలో ఉద్యోగాలు,వ్యాపారాలు చేసుకునే మస్టర్లో హాజరులు వేసి 60 పేర్ల మీద లక్షలాది రూపాయలను అక్రమంగా ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని ఆ గ్రామ సభలో తేలింది కొంతమంది సంతకాలను ఫీల్డ్ అసిస్టెంట్ వారికి తెలియకుండా బిల్లులు తీసుకోవడం జరిగింది అని అన్నారు.ఒకే కుటుంబానికి ఐదు జాబు కార్డుఇప్పించి కొత్త జాబ్ కార్డు ఇప్పిస్తానని గ్రామంలో ప్రజల వద్ద ఒక్కొక్కరి దగ్గర 500 రూపాయలు వసూలు చేశారని ఆరోపించారు.గ్రామపంచాయతీలో కొత్త మొక్కలు నాటకుండానే బిల్లులు తీసుకున్నాడని అన్నారు. ఒకటి రెండు రోజులకు పనికి వెళ్ళిన వారికి ఐదు రోజులు హాజరు వేసి ఆ డబ్బులు తానే తీసుకోవడం జరిగిందని ఆ గ్రామసభలో చెప్పారు. గుండెపుడి గ్రామంలో ఉపాధి పనుల్లో పని చేసిన వారి కాకుండా పనిచేయుని వారికి మాస్టర్ లో హాజర్ లేసి డబ్బులు చెల్లిస్తున్నాడు కొత్త జాబ్ కార్డు ఇవ్వడం లేదని వారు ఆరోపించారు.ఇలాంటి వారిపై తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిపిఐ మండల నాయకులు లబ్ధిదారులు గాద గాని సత్తయ్య,ఆదిముల్లా,ఉపేంద్ర, ఆదిముల రాములు పాల్గొన్నారు.



## నకిలీ గాంధీల బుద్ధి మార్చాలంటూ, మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం



**శాయంపేట జనవరి 30 ప్రజా జ్యోతి :** మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో నకిలీ గాంధీయులైన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే దిశగా బుద్ధి ప్రసాదించాలంటూ మహాత్మా గాంధీ విగ్రహానికి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ రేవంత్ రెడ్డి డిక్లరేషన్ పేరుతో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను 420 హామీలను సంవత్సరం తిరిగేలోపు అమలు చేస్తామని అధికారం చేపట్టి 420 రోజులు గడుస్తున్న విద్యార్థులకు నిరుద్యోగులకు సబ్బండ వర్గాలకు ఇచ్చిన గ్యారెంటీలను ప్రకటించిన హామీలను అమలు చేయకుండా విస్మరించిన కాంగ్రెస్ పార్టీ తీరును మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించి నివాళులు అర్పించామని తెలిపారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, పరకాల మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మారేపల్లి నందం, ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కో కన్వీనర్ పొడి శెట్టి గణేష్, పత్తిపాక గ్రామ శాఖ అధ్యక్షులు పసుల ప్రవీణ్ కుమార్,మండల నాయకులు కుతాటి రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ డి సుమన్, బిఆర్ఎస్వి నాయకులు అరికెళ్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ స్వామి ఆశీర్వాదం తీసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.



**రాయపర్తి ,జనవరి 30, ప్రజా జ్యోతి:** శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి ఆధ్వర్యంలో హనంకొండ ఆర్ట్స్ %డ%సైన్స్ కాలేజీ లో ఏర్పాటు చేసిన సంకీర్తనా మండలి గురువారం సమావేశానికి హాజరై స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్న మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి ,జనవరి 30, ప్రజా జ్యోతి:** రాయపర్తి మండలం కేశవపురం గ్రామంలో పలు బాధిత కుటుంబలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కేశవపురం గ్రామంలో గురువారం బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు గాజుల వెంకన్న, దుశారీ నర్సయ్య, చిలుముల నర్సయ్య ఇటీవల వివిధ కారణాల వల్లన మరణించగా గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ విగ్రహానికి వినతి పత్రం

## 420 హామీలతో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

## బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆరోపణ

**వర్ధన్నపేట జనవరి 30 (ప్రజా జ్యోతి ):** రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు,మాజీ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండలం ఇల్లంద లో గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. సాధారణ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన 420 హామీలను ఇస్తామని చెప్పి ఓట్లు దండుకొని ప్రభుత్వం గద్దెనెక్కి ఈరోజుకు 420 రోజులు అవుతున్నా ఇప్పటివరకు ఏ ఒక్క పథకాన్ని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేక అతి తక్కువ సమయంలో వైఫల్యం చెందినది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. అదేవిధంగా 6 గ్యారంటీల పథకాన్ని ప్రజలకు అందిస్తామని చెప్పి ఏ ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అందజేయలేక వైఫల్యం చెందినది కాంగ్రెస్ ప్రభుత్వం. అని,రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా గ్రామ సభలు నిర్వహించి అందరి లబ్ధిదారులకు లబ్ధి పత్రాలు అందిస్తామని చెప్పి ఇవాళ కేవలం మండలంలో ఒక గ్రామానికి మాత్రమే పరిమితం చేయడం జరిగింది. వీరు చెప్పే మాటలకు చేసే చేతలకు పొంతన లేక విఫలమైన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఈ సందర్భంగా అన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అందరికి అందేలా చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఎక్కడికి అక్కడ ఎండా కడదామని



హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తుళ్ళ కుమారస్వామి మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు సుంకరి సాంబయ్య, మాజీ ఎంపీటీసీ గోడిశాల.శ్రీనివాస్,మున్సిపల్ వైస్ చైర్మన్ కోమండ్ల.యెలెందర్ రెడ్డి, ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ ఆరెల్లి స్రవంతి అంజన్ రావు, సిలివేరు కుమార స్వామి ,ఎరుగొండ వేణుగోపాలరావు, గడ్డల బాలరాజు,గ్రామ పార్టీ అధ్యక్షులు అంబటి ఎల్లస్వామి, సీనియర్ నాయకులు బొచ్చు యాదగిరి, చీపురు బిక్షపతి, సుంకరి స్వామి, పిట్టల రాజు, సట్ల సమ్మయ్య, సోదం నాగయ్య, యూత్ నాయకులు బొడ్డుపెల్లి శ్రీకాంత్,అమరవాది రాజు, పల్లె సతీష్, మునుకుంట్ల రాజేష్, సుంకరి పాల్గొన్నారు...

# బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ గాంధీ వర్ధంతి



**గాంధీ చిత్రపటానికి వినతి పత్రం అందించిన బి.ఆర్.ఎస్. నాయకులు.**

భీమదేవరపల్లి జనవరి 30 ప్రజా జ్యోతి.... మండల%శీ% లోని గాంధీ విగ్రహానికి 420 హామీలపై బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మండల సురేందర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసి రాష్ట్ర ప్రభుత్వం పై నిరసన తెలిపారు. బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు గాంధీజీ వర్ధంతి సందర్భంగా మొదట గాంధీజీ చిత్రపటానికి స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హాజరైన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది .గడిచినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు ఇప్పటివరకు అమలు చేయలేదని ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను, హామీలను నెరవేర్చడంలో సీఎం రేవంత్ ఫేలయ్యారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి ఇకనైనా హామీలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్, మాజీ ఎంపీపీ సంఘ సంపత్ యాదవ్, మాడిశెట్టి కుమారస్వామి, గూడిల్లి రాజిరెడ్డి, తాళ్ల జయంత్, దార్న శ్రీనివాస్, బుర్ర రంజిత్, కండె సుధాకర్, మాదుగుల అశోక్, శనిగరం సదానందం, డిష్ రమేష్ ,నక్క కృష్ణ, అల్లం సతీష్ పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 1న హమాలీల ధర్నాని జయప్రదం చేయండి

**భీమదేవరపల్లి జనవరి 30 ప్రజా జ్యోతి....** ఫిబ్రవరి 1న నిర్వహించే అమాలి కార్మికుల ధర్నాను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హమాలి కార్మికులకు ప్రమాద , ఆరోగ్య భీమా అమలు చేయాలని, 50 సంవత్సరాలు పైబడిన వారికి పెన్షన్ 10వేలు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 1న కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాలో జిల్లాలోని హమాలి కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల చక్రపాణి హమాలీలకు పిలుపునిచ్చారు . ముల్కనూర్ కేంద్రంలో హమాలి కార్మికులతో కలిసి ధర్నా కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ..... హమాలీ కార్మికులు ఎగుమతులు దిగుమతులు పని చేయడం ద్వారా ప్రభుత్వాలకు సెస్ ల రూపంలో కోట్ల రూపాయల ఆదాయం వస్తున్న హమాలి కార్మికుల సంక్షేమానికి నయా పైసా ఖర్చు చేయడం లేదని ఆయన విమర్శించారు. హమాలి కార్మికులు పనిచేస్తున్న సందర్భంలో ప్రమాదాలు జరిగి కాళ్లు చేతులు విరిగిన ప్రాణాలు పోతే వారి కుటుంబాలు రోడ్న పడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అందుకే రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల తరహా సంక్షేమ బోర్డు ఏర్పాటు



చేసి వీరికి ప్రమాద బీమా ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని వయసు పైబడిన వారికి నెలకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ,ఈఎస్ఐ, పిఎఫ్ గుర్తింపు కార్డులు పనిగంటలు ప్రభుత్వంతో సంబంధం ఉన్న వ్యవసాయ మార్కెట్లు సివిల్ సప్లై ఎలక్ట్రిసిటీ స్టోర్ ఎఫ్సిఐ ఐకెపి కేంద్రాలలో పనిచేస్తున్న హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ డిమాండ్ల సాధన కోసం జరిగే ధర్నాలో జిల్లాలోని హమాలీ కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని చక్రపాణి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు స్వామి, సంపత్, రాజు, శ్రీనివాస్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాలలపై హింసను నివారించేందుకు జేఆర్సి కృషి

**ఆత్మకూరు, జనవరి 30, ప్రజాజ్యోతి:** దేశంలో అతి పెద్ద పౌరసమాజ సంస్థల నెటవర్క్ అయినా జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జేఆర్సి) బాలల పై హింస ను నివారించడానికి పని చేస్తుందని ఆ సంస్థ ప్రతినిధి శిరీష వివరించారు. షేర్ ఎన్జీవో సంస్థ డైరెక్టర్ గోపాల్ గారు జస్ట్ ఫర్ రైట్స్ చిల్డ్రన్ స్థాపన దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. (షేర్ ) సొసైటీ ఫర్ హెల్త్ అవేర్నెస్ అండ్ రూరల్ ఎన్లైట్మెంట్ ఎన్జీవో బాలల రక్షణ పట్ల తనకట్టుబాటును పునరుద్ఘాటించింది. దేశములోనే అతిపెద్ద పౌర సమాజ సంస్థల నెట్వర్క్ అయినా జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ సుమారు 250 ఎన్జీవోల భాగస్వామ్యం సంస్థలతో కలిసి 400కు పైగా జిల్లాల్లోగురు వారం రోజున స్థాపన దినోత్సవాన్ని జరుపుకుందని షేర్ సంస్థ డైరెక్టర్ గోపాల్ రెడ్డి గారు వివరించారు. శిరీష కోఆర్డినేటర్ వరంగల్ మరియు హన్మకొండ జిల్లాల ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు. రెండు జిల్లాల్లో షేర్ ఎన్జీవోఈ కార్యక్రమంలో పాల్గొని బాలల హక్కుల పరిరక్షణకు తమ నిబద్ధతను ప్రకటించారు. బాలలపై జరుగుతున్న హింస, లైంగిక వేధింపులు, వ్యభిచారం, శ్రమదోపిడి, తదితర అంశాలపై చట్టాల అమలుకు అలాంటి పనులు చేస్తున్న వారిపై కఠిన చర్యల ద్వారా అరికట్టడంలో ప్రముఖ అంతర్జాతీయ సంస్థగా ఎదిగిందని వివరించారు. 2023-24 సంవత్సరములో జేఆర్సి భాగస్వామ్య సంస్థల 60 వేల బాలల రక్షణకు నడుంబిగించారు మరియు 30 వేల పైగా మనుషుల అక్రమ రవాణాదారులు, ఉద్యోగదారులకు శిక్షించే న్యాయ ప్రక్రియ చేపట్టామని పేర్కొన్నారు. వరంగల్ మరియు హన్మకొండ జిల్లాలో షేర్ ఎన్జీవో ద్వారా 69 మందిబాలలను రక్షంచినది. అన్నారు. బాలల హక్కుల కోసం పని చేస్తున్న ప్రతి కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. కలిసికట్టుగా పనిచేస్తూ ఏ యొక్క బాలలపై హింసకు గురి కాకుండా ఉత్తమ భవిష్యత్తును నిర్మించడానికి పూనుకున్నామని షేర్ ఎన్జీవో డైరెక్టర్ గోపాలరెడ్డి గారు ప్రకటించారు. వరంగల్, హనుమకొండ జిల్లాలు కో ఆర్డినేటర్ శిరీష బాలలను రక్షించటంలో పని చేసిన విభాగాలకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.



# పొదుపే మన జీవితానికి మలుపు..

## సంఘ వ్యవస్థాపకులు నీల రవీందర్

**ఆత్మకూరు, జనవరి 30, ప్రజాజ్యోతి:** పొదుపు మన జీవితానికి మలుపు అని చేయూత మహిళా పొదుపు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు నీల రవిందర్ అన్నారు. గురువారం చేయూత మహిళా పొదుపు సంఘం ద్వితీయ వార్షిక మహాసభ హౌస్ బుజుర్గు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో సంఘ అధ్యక్షులు నీల రవీందర్ అధ్యక్షతన ఉదయం11 గంటలకు నిర్వహించడం జరిగినది. ఈ మహాసభకు హాజరైన సంఘ సభ్యులందరికీ లెక్కలతో కూడిన వ్రాత పూర్వకమైనటువంటి వివరాలు అందరికీ అందించి చదివి వినిపించి సభ్యుల ఆమోదం తీసుకోవడం జరిగినది ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపకులు నీల రవీందర్ గారు మాట్లాడుతూ 2022 నవంబర్లో 320 మందిసభ్యత్వం తో ఏర్పడి ఎనిమిది లక్షల రూపాయలు




పొదుపులుగా జమ చేసుకోవడం జరిగిందన్నారు. అవసరము ఉన్న సభ్యులకు ఒక్కరికి పదిహేనువేల రూపాయలతో అప్పులు ఇచ్చి వారి యొక్క అవసరాలను తీర్చగలిగింది అన్నారు. ఎవరి అవసరాలను వారే తీర్చుకోలేరు కనుక ఇలాంటి సంఘంలో సభ్యులుగా చేరితే మీ కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటులను అందిస్తుందన్నారు. గ్రామంలో అర్హత కలిగిన ప్రతి మహిళకు. సంఘంలో సభ్యత్వం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అప్పు తీసుకున్నటువంటి సభ్యులు తన యొక్క అప్పును పొదుపును ప్రతినెల సక్రమంగా చెల్లించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. రెండు లక్షల రూపాయలు సంఘానికి ఆదాయం రావటం జరిగినదని. ప్రతి సభ్యునికి బోనస్ రూపంలో తిరిగి వారి ఖాతాకి జమ చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో సభ్యత్వాన్ని పెంచి అప్పు అర్హత కూడా పెంచి వారి యొక్క కుటుంబ అవసరాలు తీర్చే విధంగా ఈ సంఘం తోడ్పాటిస్తుందని. చనిపోయినటువంటి సభ్యులకు వారి కుటుంబాల మీద భారం పడకుండా ఇన్సూరెన్స్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాలకవర్గం ఎన్నిక చేశారు. నీల రవీందర్ అధ్యక్షులు, సయ్యద్ మౌల ఉపాధ్యక్షులు, పాలకవర్గ సభ్యులుగా బొడిగె రాంబాబు, షేక్ హుస్సేన్, సయ్యద్ కరీం సయ్యద్ మౌలా, సయ్యద్ యాకుబ్. గుండెబోయిన రాజు, నీలం కుమార్ గార్లను ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో డి సి సి బి ఆత్మకూరుశాఖ మేనేజర్ హరిత గారు, మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి అరుణ గారు సంఘ పాలకవర్గం మరియు సంఘ సభ్యులు 300 మంది పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ వినతి పత్రం

**– ఆంక్షలు లేకుండా ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి**
**–వెంకటాపురం మండల అధ్యక్షులు గంప రాంబాబు**

**వెంకటాపురం,జనవరి 30 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా,వెంకటాపురం మండలం రాష్ట్ర ప్రజలను ఆరు గ్యారంటీ పథకాల పేరుతో మోసపూరితమైన వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ వాటిని అమలు పరచడంలో విఫలమైందని బారాస మండల అధ్యక్షులు గంప రాంబాబు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని వేపచెట్టు కూడలిలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు.కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నిరసన వ్యక్తం చేశారు.అనంతరం రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మీ రాజయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గంప రాంబాబు మాట్లాడుతూ..బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.పూటకో మాట చెబుతూ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేసే రోజులు దగ్గర్లో ఉన్నాయని అన్నారు.ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని,ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు తదితర పథకాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.మొన్నటి వరకు జరిగిన గ్రామ



సభలలో అర్హులైన రైతులందరికీ జనవరి 26న రుణమాఫీ చేస్తామన్న ముఖ్యమంత్రి 27న మండలంలో ఒక రెవెన్యూ గ్రామానికి నాలుగు పథకాల అమలంటూ మాట మార్చడంతో ప్రభుత్వంపై ప్రజలు,అన్నదాతలు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు.కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేసేంతవరకు పేద ప్రజల పక్షాన పోరాటం ఆగదని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి,వేల్పూరి లక్ష్మీనారాయణ,చిడెం రవికుమార్,దర్రా దామోదర్,మాజీ సర్పంచ్ లు ఆదిలక్ష్మి,సూరిబాబు,మాజీ ఎంపిటిసి సాంబశివరావు,నాయకులు జాగర శాంతమూర్తి,శివాజీ,గడ్డం వివేక్,మహిళా నాయకురాలు జానకమ్మ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థ సహాయం

**వెంకటాపురం,జనవరి 30 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా,వెంకటాపురం మండలం ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గిరిజన గ్రామాలలో పేదలకు సహాయం చేయాలన్న సంకల్పంతో ఖమ్మం పట్టణానికి చెందిన గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ దాతృత్వం చాటుకుంది.గురువారం మండలంలోని వీరభద్రవరం,పాత్రాపురం,ఉప్పెడు వీరాపురం,వి ఆర్ కె పురం,వెంకటాపురం, మరికాల కొత్తూరు,మరికాల,రామకృష్ణాపురం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నటువంటి సుమారు వెయ్యి మంది నిరుపేద విద్యార్థిని,విద్యార్థులకు దుప్పట్లు,ఆట వస్తువులు,తినుబండారాలను వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేద విద్యార్థులకు సహాయం చేయడానికి ఇటువంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.పిల్లల



చదువులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని,చదువును మధ్యలో ఆపేసే ప్రయత్నం చేయకూడదని సూచించారు.విద్యార్థులు ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు.చలికాలంలో మారుమూల ప్రాంతాల పిల్లలకు దుప్పట్లు ఇతర వస్తువులను అందిస్తున్న స్వచ్ఛంద సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది మురళీధర్ రెడ్డి,సతీష్,పాఠశాల ఉపాధ్యాయురాలు జీవనజ్యోతి,గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ముత్రం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకై అవగాహన ర్యాలీ

**– గాంధీజీ వర్ధంతి నాడే "యాంటీ లెప్రసీ డే"**

**వాజేడు, జనవరి 30, ప్రజాజ్యోతి:** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారులు డాక్టర్ కొమరం మహేందర్, డాక్టర్ మధుకర్ ల ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ విజయ, ఎంఈఓ వెంకటేశ్వరరావు, డీపీఎంఓ సత్యనారాయణ లు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలతో కలిసి కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన సమావేశంలో గురువారం పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో వైద్యాధికారులు మహేందర్, మధుకర్ లు మాట్లాడుతూ మహాత్మ గాంధీ వర్ధంతి రోజున "యాంటీ లెప్రసీ డే" జరుపుకుంటామని, కుష్టు వ్యాధి ప్రాథమిక లక్షణాలైన స్పర్శ లేని రాగి రంగు, గోధుమ రంగు మచ్చలు ఉన్న వారిని ఆశా కార్యకర్తల ద్వారా గుర్తించి నిర్ధారించిన తర్వాత చికిత్స చేస్తామని, వ్యాధి ప్రాథమిక దశలో గుర్తిస్తే అంగ వైకల్యం కలగకుండా





నివారించ వచ్చని, గ్రామాలలో సర్వే నిర్వహిస్తూ ప్రజలకు స్పర్శ, కుష్టు వ్యాధులపై అవగాహన కల్పించి, అపోహలు తొలగించాలని వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు తగుచూచనలు చేశారు. ప్రోగ్రాం ఆఫీసర్ సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాలలో కుష్టు వ్యాధి బారిన పడినవారిని గుర్తించి వారికి మందులును అందించేందుకు, కుష్టు వ్యాధిగ్రస్తులను ఈనెల 30వ తారీకు నుండి ఫిబ్రవరి 13వ తారీకు వరకు ప్రతి గ్రామపంచాయతీలో ఆశా కార్యకర్తల ద్వారా సర్వే నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం కుష్టు వ్యాధి గురించి అవగాహన కొరకు ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల నుండి హనుమాన్ సెంటర్ వరకు వైద్య సిబ్బందితో ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించి కుష్టు వ్యాధి నిర్మూలనకై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ లు వెంకటరమణ, కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ లు చిన్న వెంకటేశ్వర్లు, శేఖర్, ఏఎన్ఎంలు నాగేంద్ర కుమారి, లలిత కుమారి, అనూష, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తదితర శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఐనవోలు క్రీడాకారులు




**ఐనవోలు జనవరి 30 (ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఐనవోలు పాఠశాల ఆవరణలో నిర్వహించినటువంటి నెహ్రూ యువ కేంద్రం వరంగల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి బ్లాక్ స్థాయి (మండల స్థాయి )క్రీడా పోటీలలో మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల ఐనవోలుహా్క్రీడాకారులు పాల్గొని బహుమతులు సాధించారు. వాలీబాల్,షటిల్,రన్నింగ్, పోటీలలో బహుమతులు సాధించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా ఐనవోలు మండల ఎస్సై శ్రీనివాస్ ఎం.ఈ.ఓ. ఆనందం వచ్చారు. ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ... క్రీడలు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని మానసిక ఉల్లాసన్ని పెంచుతాయని, ప్రతి ఒక్కరు ప్రతి రోజు తప్పనిసరిగా క్రీడల్లో పాల్గొనాలని, అలాగే యూవత మత్తు పదార్థాలకు బానిస కాకూడదని వాహనాలపై వెళ్లేటప్పుడు కచ్చితంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు. అనంతరం క్రీడాకారులకు బహుమతులతో పాటు క్రీడా పరికరాలు ఎస్సై శ్రీనివాస్ యువజన సంఘం జాతీయ అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఐనవోలు ప్రధానోపాధ్యాయులు , పిడి కైలాష్ పాల్గొన్నారు. బహుమతులు సాధించినటువంటి క్రీడాకారులను పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సందీప్ ని పాఠశాల ప్రిన్సిపల్ తిరునగరి శ్రీలత ఉపాధ్యాయ బృందం అభినందించారు..

## బీసీ రాజకీయ యుద్ధ భేరికి మద్దతు



**వరంగల్ సిటీ, జనవరి 30(ప్రజాజ్యోతి):** ఫిబ్రవరి 2వ తేదీన హనుమకొండ లో జరిగే బీసీల రాజకీయ యుద్ధభేరి సభకు మద్దతుగా నిలవాలని జినుక రమేష్ కురుమ పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని రంగశాయిపేటలో బీసీ రాజకీయ యుద్ధ బేరీ కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ యుద్ధబేరి సభను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, శెంకేశి అనిల్(మున్నూరు కాపు), సీతారాములు(కురుమ), మండల నరసింహారా ములు (కురుమ), వడ్డే శిరీష్ (పెరిక ),పాలకుర్తి సుమన్ (గౌడ్), కంచ మల్లయ్య (కురుమ), దువ్వ రాజు(ముదిరాజ్),ఎలుగు రాకేష్(బెస్త) తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ఏర్పాటుకు రైతులు సహకరించాలి

**– జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**

**వరంగల్ సిటీ, జనవరి 30(ప్రజాజ్యోతి):** గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూ సేకరణపై రైతుల ఎలాంటి అపోహలు చెందవద్దని, మెరుగైన పరిహారం అందించే విధంగా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి ఎక్స్ప్రెస్ హైవే ఏర్పాట్లు భూ సేకరణకై పర్వతగిరి మండలం చింత నెక్కొండ, సంగెం మండలం చింతలపల్లి గ్రామాలకు చెందిన రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దేశాభివృద్ధికి రహదారులు చాలా అవసరమని, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ఏర్పాటుకు రైతులు తమ భూములను అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్లు వెంకటస్వామి, రాజ్కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సుందర్ రాజ్ యాదవ్ కే ప్రైవేట్ టీచర్ల మద్దతు

**– టిపిటిఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సునీల్ కుమార్**



**వరంగల్ సిటీ, జనవరి 30 (ప్రజాజ్యోతి):** ఫిబ్రవరి 27న జరిగే వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో, ప్రముఖ సామాజిక, విద్యా వేత్త, తెలంగాణ ఉద్యమకారులు, మాజీ కుడా చైర్మన్, ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి సుందర్ రాజు యాదవ్ కే మా ప్రైవేట్ టీచర్ల సంపూర్ణ మద్దతు, సహకారం ఉంటుందని, తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరమ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు చంద్రగిరి సునిల్ కుమార ఒక ప్రకటన లో తెలిపారు. గురువారం టిపిటిఎఫ్ ప్రతినిధులు, సుందర్ రాజు యాదవ్ ను తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి, మద్దతు తెలుపుతూ, శాలువ తో సత్కరించి అభినందనలు తెలియచేసారు. ఈ సమావేశంలో సునిల్ కుమార్ మాట్లాడుతూ రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేట్ టీచర్ల కు కూడా ఓటు హక్కు రావడం శుభ పరిణామం అన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రయివేట్ టీచర్లు ఎదురుకుంటున్న సమస్యలు, హెల్త్ ఇన్సూరెన్స్, 12 నెలల పూర్తి వేతనం, సంక్షేమ బోర్డు, జీవో ఎంఎస్ నంబర్ 1 వంటి సమస్యలు సుందర్ రాజ్ యాదవ్ దృష్టికి తీసుకెళ్ళాం అని అన్నారు. అందుకు అయన సానుకూలంగా స్పందిస్తూ, చట్ట సభకి నా గొంతు ద్వారా మీ సమస్యలను పరిష్కారించే విధంగా చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారని అన్నారు. అంతే కాకుండా లాక్డౌన్ సమయంలో సుందర్ రాజు యాదవ్ ప్రైవేట్ టీచర్లకు అందించిన సహాయ సహకారాలు మరువలేం అని అన్నారు. సహాయం చేయమని ఇంటికి వెళ్లి ఒక్క రోజు వేతనం ఇవ్వండి అని ఆర్థించినా,బరిలో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి స్పందించలేదని విచారం వ్యక్తం చేసారు. రానున్న ఎన్నికల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సుందర్ రాజు యాదవ్ గెలుపుకు కృషి చేస్తాం అని తెలిపారు. కార్యక్రమం లో చీఫ్ అడ్వైసర్ కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వేల్పుల అశోక్, టిపిటిఎఫ్ నాయకులు ముదిగొండ రాజు,ఎలికట్టే శ్రీనివాస్,అనిల్, సల్మాన్, ములుగు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు చాంద్ పాషా, బండి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎలక్షన్ లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తాం



**పార్టీ బలోపేతం కోసం నాయకులు కార్యకర్తలు కలిసి రావాలి**

**నియోజకవర్గ ఇన్చార్జ్ చాడా మరియా (సురేఖ)**

**వర్ధన్నపేట జనవరి 30 (ప్రజా జ్యోతి ):** వర్ధన్నపేట నియోజకవర్గం లో మండల గ్రామ స్థాయి టీడీపీ సీనియర్ నాయుకులను కలిసిన టీడీపీ వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జి చాడ మరియా (సురేఖ ) రానున్న రోజుల్లో టీడీపీ పార్టీ బలోపేతం చేసి గ్రామ మండల కమిటీ సభ్యత్వం వల్ల తెలుగుదేశం పార్టీని మరింత ముందుకు తీసుకుపోతూ . స్థానిక సంస్థల ఎన్నికల పోటీ విధి విధానాలపై చర్చ జరగాలని నాయుకుల తో సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ లో నాయకులు కార్యకర్తలు తెలంగాణ ప్రజల సహకారం తో తెలుగుదేశం జెండా ఎగురావేస్థ%శీ% అని తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆరూరి కుమారస్వామి . బాబు పాల్గొన్నారు...

# ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**గౌని ఐలయ్య సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి**



**కొత్తగూడ జనవరి 30(ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్న ప్రజల సమస్యలు ఒక్కటీ కూడా పరిష్కారం కాలేదు ఇచ్చిన హామీలు గ్యారంటీలు ఒక్కటి కూడా అమలు చేయలేదని ఈ హామీల పరిష్కారం కై ఫిబ్రవరి 20న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో ఆవిష్కరించడం జరిగింది. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ. ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చి ఒక్క హామీ కూడా నెరవేర్చలేని పరిస్థితి ఈ ప్రభుత్వాలకు ఏర్పడిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలు విస్మరిస్తున్నాయి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, అర్హులైన వారందరికీ రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లులు, పెన్షన్లు ఇవ్వాలని లక్ష ఉద్యోగాలు భర్తీ చేయాలని వారన్నారు. ఉద్యోగాలలో స్థానికులకే అవకాశం ఇవ్వాలని,సాగు చేసుకుంటున్న భూములకు ఫారెస్ట్ అధికారుల నుండి రక్షణ కల్పించాలని తదితర ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలంతా చలో హైదరాబాద్ కు కదలి రావాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ నాయకులు బూర్కా బుచ్చి రాములు, ఇడంపాక శ్రీశైలం, యాదగిరి యుగంధర్, గజ్జి సోమన్న, గట్టి సురేందర్, గజ్జి లింగన్న, కొట్టెం వజ్జయ్య, కొట్టెం అచ్చన్న, పిట్టల దేవేందర్, రాజమల్లు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం



**వరంగల్ అడిషనల్ కలెక్టర్ జి.సంధ్యారాణి (స్పెషల్ ఆఫీసర్)**

**వర్ధన్నపేట జనవరి 30 (ప్రజా జ్యోతి ):** వర్ధన్నపేట పురపాలక సంఘం పాలక వర్గం తేదీ ముగిసినందున వరంగల్ అడిషనల్ కలెక్టర్ జి.సంధ్యారాణి కి మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు తీసుకున్న తరువాత గురువారం మున్సిపల్ అధికారులతో ఇంటి పన్ను%డ%నల్లా పన్నులపై మరియు మంచి నీటి సరఫరా పై విభాగముల అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాబోయే ఎండ కాలంలో పట్టణ ప్రజలకు ఎలాంటి మంచి నీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి అని అధికారులకు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్, మున్సిపల్ ఆసిస్టెంట్ ఇంజనీర్,మిషన్ భగీరథ ఇంజనీర్, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేత !

**గార్ల,జనవరి 30(ప్రజా జ్యోతి)**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినప్పటికి ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఆరోపిస్తూ గార్ల మండలం లో బీఆర్ఎస్ నాయకులు గాంధీ పార్క్ లో ఉన్న గాంధీ విగ్రహానికి వినపత్రాలు అందజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినప్పటికి ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా గాంధీ విగ్రహానికి వినపత్రాలు అందజేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు పూర్తి చేయనందుకు నిరసనగా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ అలవి కానీ హామీలతో కాంగ్రెస్ అధికారం చేపట్టింది. తీరా గెలిచాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. తులం బంగారం, నాలుగు వేల పెన్షన్, రైతు భరోసా రూ.15 వేలు ఇలా అనేక హామీలను విస్మరించిందని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ప్రశ్నించే గొంతుకులపై ఉక్కుపాదం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రజల తరపున పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఎన్ని కేసులు పెట్టినా పేదల కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో గార్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్,పార్టీ సీనియర్ నాయకులు గట్టు అనంత రాములు, కార్యదర్శి పానుగంటి రాధాకృష్ణ, శీలంశెట్టి రమేష్ ,ఎండి షఫీఉద్దీన్ అంకేపాక రవి కిరణ్, ప్రభాకర్, లచ్చు,మీగడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ జి సంధ్యారాణి

**వర్ధన్నపేట జనవరి 30 (ప్రజా జ్యోతి ):** జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు అదనపు కలెక్టర్ (రెవిన్యూ) జి, సంధ్యా రాణి వర్ధన్నపేట గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి రోజు వారి మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా అని విధ్యార్థులను అడిగి తెలుసుకొని , 10వ తరగతి విధ్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ లను అందచేశారు. అనంతరం విధ్యార్థులతో కలిసి భోజనం చేసారు. ఈ కార్యక్రమములో వర్ధన్నపేట మునిసిపాలిటి కమిషనర్ సుధీర్ కుమార్, ఎంపీడీవో వెంకటరమణ, వర్ధన్నపేట రెవెన్యూ ఇన్స్పెక్టర్ హసిప్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# యువత వ్యాపార రంగంలో రాణించాలి

**– శ్రీ నవతేష్ చికెన్ సెంటర్ ప్రారంభోత్సవంలో...**

**– మాజీ వార్డు కౌన్సిలర్**

**వి ప్రగతి శ్రీపాల్ రెడ్డి**



**మరిపెడ,జనవరి30(ప్రజాజ్యోతి):** యువత వ్యాపార రంగంలో రాణించాలని దాంట్లో వస్తున్న లాభాల నష్టాలను ఎదుర్కోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు మాజీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి అన్నారు.గురువారం మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని శ్రీ నవతేజ్ చికెన్ సెంటర్ ను వారుప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు గురి కాకుండా స్వతంత్రంగా ఆర్థికంగా అభివృద్ధి కావడానికి బిజినెస్ రంగంలో మంచి అవకాశాలు ఉన్నాయన్నారు.రానున్న కాలమంతా ఆర్థిక అసమానతలు ఉంటాయి కానీ ధైర్యంతో వాటిని ఎదుర్కోవాలని సూచించారు.అనవసరంగా డబ్బు ఖర్చు పెట్టి ఆర్థిక ఇబ్బందులకు గురికావద్దని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రొప్రైటర్ తగరం దయాకర్,రేస్ సతీష్ రెడ్డి, అలవాల ఉపేందర్, వెంకటేశ్వర్లు,కర్ణాకర్ రెడ్డి, సురేష్,సత్యనారాయణ,అయినాల పరశు రాములు,వీరబాబు,వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## గాంధీజీ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు ఆచరించాలి

**మహాముత్తారం,జనవరి 30. ప్రజాజ్యోతి**

గాంధీజీ సిద్ధాంతాలను ప్రతి ఒక్క విద్యార్థి ఆచరించి జీవితంలో ముందుకు వెళ్లాలని ములుగుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పాఠశాల ఆవరణలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సంజీవ రెడ్డి మాట్లాడుతూ అహింసే ఆయుధంగా దేశానికి స్వాతంత్రం తెచ్చిన వ్యక్తి మహాత్మా గాంధీ మాత్రమేనని గుర్తు చేశారు.గాంధీజీ సిద్ధాంతాలు ప్రపంచవ్యాప్తంగా ఎంతో మందిని ప్రభావితం చేశాయని, ప్రతి ఒక్క విద్యార్థి ప్రాథమిక దశ నుండే మహాత్మా గాంధీని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు.మహాత్మా గాంధీ సూక్తులను, సిద్ధాంతాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల దాసరి రాజేంద్రప్రసాద్, అనిల్ నాయక్ సకరం నాయక్, కామిడి సతీష్ రెడ్డి,చంద్ర కళ,పెనుకుల యాదగిరి సుధాకర్ రెడ్డి వెంకటేష్,వెంకటేష్,మరియు ములుగుపల్లి సబ్ హెల్త్ సెంటర్ వైద్యులు డా.కొడిమాల ఉమా వెంకటేష్,ఆశా కార్యకర్తలు డి.శ్రీలత,మమతలు పాల్గొన్నారు.



## రామప్ప దేవాలయ హుండీల లెక్కింపు

**– హుండీల ఆదాయం రూ. 6,80,922**

**– తెలిపిన ఇన్స్పెక్టర్ కవిత ఈఓ బిల్లా శ్రీనివాస్**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచప్రసిద్ధి చెందిన యునెస్కో గుర్తింపు పొందిన శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థాన హుండీలను లెక్కించారు.రామప్ప దేవాలయ మంటపంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ పరకాల డివిజన్ పరిశీలకురాలు నందనం కవిత పర్యవేక్షణలో హుండీలను విప్పి లెక్కించగా నోట్ల ద్వారా రూ. 6,41,935 రూపాయలు, నాణేముల ద్వారా రూ. 38,987 రూపాయలు మొత్తం రూ.6,80,922 రూపాయలు వచ్చినట్లు తెలిపారు.ఈ హుండీ లెక్కింపులో పరిశీలకురాలు నందనం కవిత,కార్య నిర్వహణాధికారి బిల్లా శ్రీనివాస్,మండల రెవెన్యూ అధికారులు,పోలీస్ సిబ్బంది,అర్చకులు సిబ్బంది,పురావస్తు శాఖ సిబ్బంది,టూరిజం సిబ్బంది పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడపడం నేరం

**వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్**

**– వెల్తుర్లపల్లి క్రాస్ వద్ద పోలీసుల వాహన తనిఖీలు**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజా జ్యోతి):**మద్యం సేవించి వాహనాలు నడపొద్దని వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్ హెచ్చరించారు.జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా గురువారం వెంకటాపూర్ మండలంలోని వెల్తుర్లపల్లి క్రాస్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై జక్కుల సతీష్ ఆధ్వర్యంలో పోలీసులు రహదారి వెంట వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయటంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలను తనిఖీ చేశారు.ఎలాంటి వాహన పత్రాలు లేని వారికి జరిమానా విధించటంతో పాటు అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించి వదిలేసారు.మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న వారిని సైతం అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేశారు.మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని,ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి సామాన్యుల ప్రాణాలు తీయొద్దన్ని అన్నారు.ఈ తనిఖీలో వెంకటాపూర్ సివిల్, సిఆర్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.



## రామప్పను సందర్శించిన విదేశీయులు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న రామప్ప దేవాలయాన్ని గురువారం ఇంగ్లాండ్ దేశానికి చెందిన నిక్,లియా దంపతులు లండన్ కు చెందిన రిసెర్చ్ స్కాలర్ రాస్ మెల్విన్ లు వేరువేరుగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు హరీష్ శర్మ ఉమాశంకర్ లు వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వారికి ఆలయ శిల్పసంపద, ఆలయ చరిత్ర గురించి వివరించగా వారు ఆసక్తిగా విన్నారు.అనంతరం లియా నిక్ దంపతులు ఇండియా లో 120రోజుల పాటు బైక్ పై పర్యటిస్తున్నామని,ఇప్పటికే 90రోజులు పూర్తి చేసుకున్నామని ఈ పర్యటనలో తాము చూసిన అందమైన ప్రదేశాల్లో రామప్ప ఒకటని రామప్ప అద్భుతంగా ఉందని కొనియాడారు.రిసెర్చ్ స్కాలర్ రాస్ మెల్విన్ మాట్లాడుతూ..ఇండియా, ఇక్కడి వారసత్వ కట్టడాలు అంటే ఇష్టమని, అందుకే ఇక్కడి కట్టడాలపై రిసెర్చ్ చేయడానికి వచ్చానని అన్నారు,తన వెంట అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్యకిరణ్ ఉన్నారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు.



## సమాజంలో జరిగే నేరాలపై ప్రజలకు పోలీసుల అవగాహన సదస్సు

**డోర్నకల్ జనవరి 30 ప్రజాజ్యోతి:** చట్టాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని డోర్నకల్ సిఐ భూక్యా రాజేష్ సూచించారు. గురువారం డోర్నకల్ మండలంలోని గొల్లచర్ల గ్రామంలో డిప్యూటీ తాసిల్దార్ తో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ రాజేష్ మాట్లాడుతూ..... గ్రామాల్లో చిన్న సమస్యలను పెద్దవి చేసుకుని ఘర్షణలకు పడరాదని సూచించారు. భూ తగాదాలు ఉంటే అధికారులను సంప్రదించి పరిష్కరించుకోవాలన్నారు. యువత ఆన్లైన్ జాబ్‌లను నమ్మి మోసపోవద్దన్నారు.సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు, బ్యాంకుల పేరుతో ఓటీపీలు ఇతర మెసేజ్లు లింకులు వచ్చిన వాటిని ఓపెన్ చేయకూడదన్నారు. సెల్ ఫోన్లు ఇతర వస్తువులు పడగొట్టినా వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేస్తే, సాధ్యమైనంతవరకు త్వరగా పట్టుకొని బాధితులకు అందిస్తామన్నారు సైబర్ క్రైమ్ గురించి ప్రతి ఒక్కరికి తెలిసేలా వివరించారు. గ్రామాల్లో బాల్య వివాహాలను అరికట్టాల్సి బాధ్యత గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. గ్రామాల్లో ఎలాంటి విషయాలు చోటు చేసుకున్న మొదట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే సగం సమస్యలు పరిష్కారమవు తాయన్నారు. సమావేశంలో గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పోలీసులు పాల్గొన్నారు.



## భూభారతి లో ఆర్ ఓ ఆర్ ద్వారా పట్టాలు ఇవ్వాలి



**పాలకుర్తి జనవరి 30 ( ప్రజా జ్యోతి )** భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి ఆర్ ఆర్ ఓ ఆర్ ద్వారా భూమి ఉన్న ప్రతి రైతుకు పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సోమసత్యం, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, ప్రజా సంఘాల జిల్లా నాయకులు ఏదునూరి మదర్, మాసంపల్లి నాగయ్య తెలిపారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఆర్ఓఆర్ చట్టం ప్రకారం వారసత్వ భూ రికార్డులు పరిశీలించాలని. దానివల్ల ఒకరి భూమి మరొకరి పేరు మీద. కబ్జాలో లేని వారు కూడా ధరణి ధార పట్టా పొంది వేలకు వేల రూపాయలు రైతుబంధు ద్వారా లబ్ధి పొందారని నిజమైన అర్హులకు డబ్బు రాక పట్టాలు కాక ఇబ్బంది పడ్డారని. అలాంటి వారి భూమిని సవరణ చేసి పేరు మిస్ అయిన భూములను రెవెన్యూ అధికారులు పరిశీలించి నిజమైన హక్కుదారులకు తక్షణమే పట్టా చేయాలని అన్నారు. భూభారతి చట్టంలో ఎలాంటి పైరవకారులు లేకుండా అధికారులు పరిశీలించి చుట్టుపక్క రైతుల వాంగ్మూలం తీసుకొని అక్రమంగా పట్టా పొందిన వారిని తొలగించి నిజమైన హక్కుదారులకు పట్టా చేయాలని డిమాండ్ చేశారు.

## ఉద్యోగి పదవీ విరమణ

**– ఘనంగా సన్మానించిన గ్రామస్తులు**

**వెంకటాపురం,జనవరి 30 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం వెంగళరావుపేట గ్రామంలో జీపీసి జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న రావుల ఉపేందర్ పదవి విరమణ సందర్భంగా గురువారం ఉపేందర్,ఆయన సతీమణి హైమ దంపతులకు వెంగళరావుపేట గ్రామస్తులు పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సాధనపల్లి విజయ్ కుమార్,బిఆర్ఎస్ సభ్యులు చిట్టిబాబు,మాజీ సర్పంచ్ సూరిబాబు,ఉప సర్పంచ్ రవి,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాధనపల్లి శ్రీను,పంచాయతీ కార్యదర్శి రాజు,వేల్పుల చిన నరసయ్య,మల్లేష్,చిట్యాల దుర్గయ్య,సమ్మయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## తాడం పాపయ్య భౌతిక దేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి జనవరి 30 ( ప్రజా జ్యోతి )** మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాడెం రవి తండ్రి తాడం పాపయ్య (90) అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను గురువారం ఓదార్చి పాపయ్య భౌతికాయానికి పూల మాలవేసి నివాళుల ర్పించి నారు, మండల పార్టీ అధ్యక్షులు పసునూరు నవీన్, జలగం అంజయ్య, పాము శ్రీనివాస్, కడుదుల కర్ణాకర్ రెడ్డి, ఉమ్మడి ప్రకాష్, మురళీధర్ రావు, రాదపాక శ్రీను వాసు బిఆర్ఎస్ మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

**కొడకండ్ల ఎస్సై : చింత రాజు**

**కొడకండ్ల / జనగామ, జనవరి 30 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వచేసిన, తరలించిన కఠిన చర్యలు తప్పవని కొడకండ్ల ఎస్సై చింత రాజు అన్నారు. గురువారం మండలంలోని మొండ్రాయి గిర్ని తండాలో ధరావత్ సురేష్ (40) , తన ఇంటిలో 6000 రూపాయల విలువగల మూడు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకొని సదరు వ్యక్తిని విచారించగా ప్రజల వద్ద నుండి పది రూపాయలకు కిలో చొప్పున కొని నిలువ చేసి వాటిని అమ్మేందుకు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారని అన్నారు. ఎస్ఐ రాజు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

**పాలకుర్తి: జనవరి 30( ప్రజా జ్యోతి )** మండల కేంద్రంలోని అంగడి బజార్ చెందిన మామిండ్ల ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవల్లి సోమల్లయ్య, పన్నీరు వెంకన్న అనంతరం వారు మాట్లాడుతూ. నియోజకవర్గ శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి, ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి స్ఫూర్తితో ఆర్థికంగా వెనుకబడిన వారు మృతి చెందిన కుటుంబాలకు తన వంతు సహాయంగా చేస్తున్నామని తెలిపారు. కోడలు సోమలక్ష్మి, మనవడు సాంబరాజు, ఎడవెల్లి సునీల్ మహాజన్, ఎడవెల్లి వెంకన్న, అంగడి సోమనర్సయ్య, మామిండ్ల యాకయ్య, మామిండ్ల లక్ష్మణ్, బొమ్మిశెట్టి ఎల్లేష్, జీడి సోమన్న, జంపాల కృష్ణ, నరసింహ, ఎడవెల్లి రాములు, తదితరులు పాల్గొన్నారు.